పెన్ పవర్
ప్రకాశం

జల్ జీవన్ మిషన్ త్రాగునీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన పవన్ కళ్యాణ్

మేము ఒంగోలులో రెండు సంవత్సరాలు ఉన్నాం

తొలి నుంచి ఇక్కడ తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది

ఫ్లోరైడ్ వల్ల అనేకమంది వికలాంగులయ్యారు

ప్రకాశం జిల్లాని గత ప్రభుత్వం పట్టించుకోలేదు

ఉపాధి అవకాశాలు కల్పించలేదు,

వెలిగొండ ప్రాజెక్టును పక్కన పెట్టింది

రాష్ట్రంలో ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు చేసేసారు

జలజీవన్ మిషన్ ని గత ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేకపోయింది

రౌడీయిజానికి, గుండాగిరికి భయపడే ప్రసక్తే లేదు

2029 లో మేము వస్తే కేసులు పెడతాం అని వైసీపీ నేతలు అంటున్నారు....

అసలు మీరు రావాలి కదా

వైసిపి నేతల మీద నాకు వ్యక్తిగత కక్షలు లేవు

మాకు సినిమా డైలాగులు చెప్పొద్దు... నేను సినిమాల్లో నుంచి వచ్చిన వాడిని

మీరు మెడకాయలు కోస్తామంటే మేము చొక్కా విప్పి చూపిస్తాము

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



# మాది కక్ష తీర్చుకునే ప్రభుత్వం కాదు..

# తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వం...

**మార్కాపురం ఆర్ సి ఇంచార్జి పెన్ పవర్ జూలై 4**

రాష్ట్ర అభివృద్ధికి సమగ్ర ప్రాణాలికతో మా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. మా ప్రభుత్వంలో వ్యవస్థలను ప్రతిష్టపరుచుకుంటూ ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్, గ్రామాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో 1290 కోట్ల రూపాయల తో త్రాగునీటి ప్రాజెక్టుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. మొదటగా శ్రీ అల్లూరి పోలేరమ్మ గుడి ప్రక్కన ఉన్న హేలిప్యాడ్ వద్దకు పవన్ కళ్యాణ్ చాపర్ లో వచ్చారు.అనంతరం రోడ్డు మార్గము ద్వారా అందరికీ అభివాదం చేస్తూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు.1290 కోట్ల రూపాయలతో 18 మండలాలకు 500 గ్రామాలకు త్రాగునీరు అందించే త్రాగునీటి పథకానికి సభాస్థలి పైన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గత పాలకులు జల్ జీవన్ మిషన్ కు రాష్ట్రానికి 26 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం అందించిన కూడా వాటికి రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్ పెట్టకుండా ఈ ప్రాజెక్టును మూలన పడేశారని అన్నారు. చివర్లో హడావుడిగా 4వేల కోట్ల రూపాయలతో నీటి లభ్యత చూపించకుండా ఉత్త పైప్ లైన్లు వేసి చేతులు దులుపుకున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేను కేంద్ర మంత్రి సి ఆర్ పాటిల్ తో పలు దఫాలు చర్చించి తిరిగి ఈ ప్రాజెక్టును గాడిలో పెట్టామని తెలిపారు.మొదటి పేజ్ లో భాగంగా ప్రకాశం జిల్లాలోని 18 మండలాలలో 1290 కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టును శంకుస్థాపన చేస్తున్నామని పేర్కొన్నారు.తాను కూడా ప్రకాశం జిల్లాలో ఒంగోలు, కనిగిరి లో రెండు సంవత్సరాలు పైగా నాన్న ఉద్యోగరీత్యా ఉన్నానని కనిగిరిలో ఆరు నెలలు మాత్రమే ఉన్నానని చెప్పారు. దానికి కారణం ఆ ప్రాంతంలో ఫ్లోరైడ్ తో ప్రజల కాళ్లు వంకరపోవడం వెన్నుపూస వంకరపోవడం చూశానని ఇక్కడి నీటి కష్టాలు ఎలా ఉంటాయో తెలుసునని అన్నారు. ఇక్కడి ప్రజల బాధ తనకు తెలిసునని గత దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్టు ఎందుకు పూర్తి కాలేదో, ఇక్కడే ఊర్లకు ఊర్లు ఎందుకు ఖాళీ అయి వలసలు పోతున్నారనీ అన్నారు. ప్రజలు బాధపడుతుంటారని అది నివారించాలంటే ఈ జిల్లాకు పుష్కలంగా వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు త్రాగునీరు అందించడమే మార్గమని తెలిపారు. స్థానిక మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులు తెలుగుదేశం ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని కానీ గత పాలకులు అనేక పథకాలకు రెండు లక్షల పదివేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని,మిగతా 7 లక్షల 60 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. వైసిపి నాయకులు 2000 పెన్షన్ ని మూడు వేలకు పెంచుతామని ఎన్నికల్లో వాగ్దానం చేశారని కానీ మూడు వేల రూపాయల పెన్షన్ చేయడానికి ఐదు సంవత్సరాలు సమయం తీసుకున్న చరిత్ర వైసిపి పాలకులదని అన్నారు. కానీ తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీ కట్టుబడి 3000 రూపాయలు పెన్షన్ 4 వేలకు తొలి నెలలోనే పెంచామని అన్నారు. అమ్మ ఒడి పథకం ద్వారా వైసిపి ప్రభుత్వం కుటుంబంలో ఒకరికి మాత్రమే అకౌంట్లో జమ చేశారని కానీ తెలుగుదేశం ప్రభుత్వం మాత్రం కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్న ప్రతి వారికి పనికి వందనం పథకం వర్తించేటట్లు చేసి ఎకౌంట్లో డబ్బులు జమ చేశారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కన్నా తెలుగుదేశం ప్రభుత్వం 24 లక్షల మంది విద్యార్థులకు అదనంగా అమ్మవారి పథకం ద్వారా డబ్బులు ఎకౌంట్లో వేశామని అన్నారు. అన్నా క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని అన్నారు.త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన మీదట టిసిఎస్, కాగ్నిజెంట్, లులు, హెచ్ సి ఎల్, డైకాన్ లాంటి ప్రతిష్టాత్మక కంపెనీలు తీసుకువచ్చి త్వరలోనే దాదాపు తొమ్మిది లక్షలకు పైగా ఉద్యోగాల కల్పన జరగబోతుందని అన్నారు.వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందని గత వైసిపి పాలకులు ప్రాజెక్టును ప్రారంభించి వెళ్లారని ఇంకా 4 000 కోట్ల రూపాయలు ఖర్చు పెడితేనే ఆ ప్రాజెక్టు రెండు సంవత్సరాల్లో పూర్తవుతుందని ఎవరిని మోసం చేద్దామని ఆ ప్రాజెక్టుకు ప్రారంభించారని ప్రశ్నించారు. మూడు నెలల కిందట ఆ చంద్రుడు, ఇప్పుడు ఈ పవనుడు మార్కాపురంనకు రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. 1290 కోట్ల రూపాయలతో 18 మండలాలకు త్రాగునీరు అందించే ఈ ప్రాజెక్టు ఇక్కడ శంకు స్థాపన చేయడం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇక్కడికి రావడం ప్రజల అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనా రాయణ రెడ్డి , రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్ర డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, సంత నూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుమల అశోక్ రెడ్డి , ఎర్రగొం డపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , జనసేన రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మార్కాపురం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.








# అమృతమూర్తికి అశృనివాళి

నిరాడంబరుడు, నిగర్వి, విద్యావేత్త, ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారిని ఉన్నత స్థానాలలో నిలబెట్టి... అందరి అభిమానం ఆదరణ చూరగొన్న ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత, మా తండ్రి సమానులు

**శ్రీ కంచర్ల రామయ్య గారి**

మరణం మాకు తీరనిలోటు... ఈ తరుణంలో ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కలుగజేయాలని మనసారా ఆకాంక్షిస్తూ....



కీ॥శే॥ శ్రీ డా॥ కంచర్ల రామయ్య (ఈనాడు రామయ్య) గారు
వ్యవస్థాపకులు, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్
మరియు సీనియర్ పాత్రికేయులు

మీ....

**తానికొండ ఆంజనేయులు**
జిల్లా తెలుగుయువత మాజీ ప్రధాన కార్యదర్శి,
ప్రకాశం జిల్లా - కందుకూరు

పెద్దకర్మ : తేది : 5-07-2025 శనివారం ఉదయం 10.00 గంటల నుండి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్, కనిగిరి రోడ్, కందుకూరు, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా. నందు జరుగును.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కార్యక్రమానికి బయలుదేరిన తెలుగుదేశం నాయకులు





**పొదిలి, పెన్ పవర్, జూలై 4**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం నాడు తలపెట్టిన మార్కాపురం పర్యటన కార్యక్రమానికి పొదిలి నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కూడా పాల్గొంటున్నారు దీంతో పొదిలి ప్రాంతం నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తరలి వెళ్లారు.

# మర్రిపూడిలో నీటి బోరును ప్రారంభించిన సర్పంచ్ భాస్కర్



**పొదిలి, పెన్ పవర్, జూలై 4**

మర్రిపూడి గ్రామంలో శుక్రవారం నాడు సర్పంచ్ కదిరి భాస్కర్ డి బోర్ ను ప్రారంభించారు ఆ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి సమస్య తీవ్ర రూపం దాల్చడంతో, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ఆదేశాల మేరకు పంచాయతీ నిధులు రెండు లక్షల రూపాయల వ్యయంతో నీటి బోరును ఏర్పాటు చేశారు డి బోరు ఏర్పాటు వల్ల ఎస్సీ కాలనీ వాసులకు నీటి సమస్య తీరుతుందని చెప్పారు తమ నీటి సమస్యను పట్టించుకోని డిబోరు ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయ స్వామి, గ్రామ సర్పంచ్ భాస్కర్, తెలుగుదేశం నాయకులకు ఎస్సీ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ధీశాలీ మన అల్లూరి



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 04**

అన్యాయం, దోపిడీపై మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం భారత స్వాతంత్ర్య పోరాటంలో గర్వించదగిన అధ్యాయమని జిల్లా రెవెన్యూ అధికారి బి.సిహెచ్. ఓబులేసు అన్నారు. శుక్ర వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన దేశభక్తి, ధైర్యసాహసాలు ప్రజలంతా ముఖ్యంగా యువతరం తెలుసుకోవాలని డిఆర్ఓ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన పరిపాలనాధికారి టి. రవి, సెక్షన్ సూపరింటెండెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చావ చిన్న పేరయ్యకు నివాళలు అర్పించిన ఇరిగినేని, దారపనేని



**పామూరు, పెన్ పవర్, జూలై4**

మండలం మోపాడు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనిగిరి మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య అనుచరులు పచ్చవ చిన్న పేరయ్య భౌతిక కాయానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఇరిగినేని రాజేంద్రప్రసాద్ పూలమాలవేసి నివాళులర్పించారు. పీసీ పల్లి మాజీ సింగల్ విండో అధ్యక్షులు గడ్డం బాలసుబ్బయ్య,, లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అధినేత వడ్లమూడి నాగేంద్ర, మన్నం వెంకటస్వామి, మోపాడు గ్రామ టిడిపి నాయకులు, ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మొరుబోయిన గిడ్డయ్య యాదవ్, మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహా యాదవ్, దేవరపు శ్రీహరి, దేవరపు దాల్ మాలాద్రి, యార సింగ్ రాయుడు, మట్లే రాహుల్ యాదవ్, మాజీ ఎంపిటిసి సప్పిడి రామయ్య, దారపనేని వారి కుటుంబ సభ్యులు, పచ్చావా వారి కుటుంబ సభ్యులు,మహంకాళి వారి కుటుంబ సభ్యులు, మోపాడు గ్రామస్తులు, భారీ సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి







**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 04**

ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ ఆధ్వర్యంలో మాజీ శాసన సభ్యులు దివంగత వంగవీటి మోహన రంగా 78వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ నగర్,1వలైన్, ఒంగోలు వద్ద గల వంగవీటి మోహన రంగా విగ్రహానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మాజీ ఏ.యమ్.సి.ఛైర్మన్ అయినాబత్తిన ఘనశ్యామ్, డా. నారపుశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు నరహరి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి, కార్పొరేటర్ పసుపు లేటి శ్రీనివాసరావు, దళవాయి ప్రేమ్ కుమార్ (బాబు), సంఘం కమిటీ సభ్యులు,కాపు నాయకులు,కాపు మహిళలు,కాపు యువత విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా సమస్యల పోరాటానికై తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడుని వంగవీటి రంగా సేవలను స్మరించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. స్వీట్స్, పేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాపు నాయకులు మాట్లాడుతూ రంగా ఆశయాలను కొనసాగించాలని, మచిలీపట్నం జిల్లాకు వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని, కాపులను బీసీ జాబితాలో చేర్చాలని కోరారు. కూటమి ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకొని గత ప్రభుత్వాలు చేసిన విధంగా కాకుండా చట్టబద్ధంగా రాజ్యాంగబద్ధంగా కాపులకు మహారాష్ట్రలో మరాఠీలకు12శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపులకు 12 శాతం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, రంగా అభిమానులు నంద్యాల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు, అయినాబత్తిన గోపి కృష్ణ,మహిళా నాయకురాలు నక్కా ప్రమీల, పొత్తూరి రాజసులోచన, చింతలపల్లి నారాయణ,మేకల నారాయణ,పెంట్యాల శ్రీనివాసరావు,తోటి రామారావు, మిరియాల వెంకటేశ్వర్లు,సూర్నేని పోలేరయ్య,కూట శ్రీనివాసరావు, శెట్టి సుబ్రహ్మణ్యం, మారిశెట్టి చంద్రశేఖర్, బూదే రామరాజు కుమార్,వల్లంశెట్టి హనుమంతరావు, అడుసుమల్లి బ్రహ్మయ్య, వాసాని అంకబాబు, అద్దేపల్లి మోహన్, దండే భాస్కర్, లింగిశెట్టి సుబ్బారావు, లింగిశెట్టి బ్రహ్మ నాయుడు, టంగా సంజీవరావు,గోదాసు వెంకటేశ్వర్లు, మందపల్లి శ్రీనివాసులు,గుమ్మడి నర్సయ్య, యమ్. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్

# చైర్మన్‌కు ఘన సన్మానం

**పొదిలి, పెన్ పవర్, జూలై 4**

రాష్ట్ర మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ కు పొదిలిలో శుక్రవారం నాడు ఘన సన్మానం జరిగింది. ఆయన విజయవాడ నుండి పెదారికట్ల గ్రామానికి వెలుతూ మార్గమధ్యం లోని పొదిలిలో కొద్దిసేపు ఆగారు ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీకాంత్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సంద ర్భంగా మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొ రేషన్ చైర్మన్ శ్రీకాంత్ మాట్లాడుతూ తనను సన్మానించినందుకు స్వర్ణకార సంఘం అధ్యక్షులు పులికూరి నాగేశ్వరరావు తదితరులను కృతజ్ఞతలు తెలిపారు అలాగే విశ్వబ్రాహ్మణులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, వాటిని తన దృష్టికి తీసుకుని రావాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం



నాయకులు రత్నాచారి, సురేష్ బాబు, వీరనారాయణ, బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, నాగభూషణాచారి తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ ఫ్యాకల్టీ నిడమానూరి శ్రీనుకి డాక్టరేట్

# అభినందించిన యాజమాన్యం

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 04**

ఒంగోలు క్విస్ కళాశాల సీఎస్ ఈ డిపార్ట్ మెంట్ కి చెందిన ఫ్యాకల్టీ నిడమానూరి శ్రీను డాక్టరేట్ అందుకున్నారు. చెన్నైలోని భారత్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ నుంచి ఆయన డాక్టరేట్ పొందారు. కస్టమర్ ఫీడ్ బ్యాక్ క్లాసిఫికేషన్ యూజింగ్ బై డైరెక్షనల్ లాంగ్ షార్ట్ టర్మ్ మెమొరి అండ్ ఫజ్జిలాజిక్ అంశంలో డాక్టర్ శివరామన్ గైడ్ షిప్ లో రిసెర్చ్ చేశారు. మారుతున్న ఈ ప్రపంచంలో వినియోగదారుల సంతృప్తికర స్థాయి ఆధారంగా, వారు ఇచ్చే ఫీడ్ బ్యాక్ లను కంప్యూటర్ ఆధారిత ప్రజ్ఞను వినియోగించి వివిధ రకములైన ఆవర్తనములలో, ముఖ్యంగా విహారయాత్ర విభాగం తదితర రంగాల్లోని వ్యవస్థల్లో వినియోగించి, ఆయా రంగాలను అభివృద్ధి చేసుకునేందుకు ఈ పరిశోధన ఉపయోగపడుతుంది. ట్రిప్ అడ్వైజరీల్లో కస్టమర్లు ఇచ్చే టెక్స్ట్ ఆధారిత అభిప్రాయాలను విశ్లేషించి వారి భావోద్వేగం లేదా ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకుని ఫీడ్ బ్యాక్ ఇచ్చేందుకు కూడా సహాయపడుతుంది. తద్వారా ఆయా రాష్ట్రాల్లోని పర్యటక శాఖ టూరిస్టు ప్రదేశాల్లో సౌకర్యాలు తదితర అంశాలను మెరుగుపరుచుకుని, టూరిజంని డవలప్ చేసుకునేందుకు ఉపయోగపడుతుంది. ఈ అంశంపై జాతీయస్థాయిలో,



అంతర్జాతీయ స్థాయిలో పేపర్లను పబ్లిష్ చేసి పరిశోధన చేసినందుకు శ్రీనుకి డాక్టరేట్ పట్టా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిడమానూరి శ్రీనును విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అభినందించారు. కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, సీఎస్ ఈ డిపార్ట్ మెంట్ హెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు పాల్గొన్నారు. పీహెచ్ డీ చేసేందుకు సహకరించిన కాలేజి యాజమాన్యానికి, హెచ్ వోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వైభవంగా ముగిసిన వారాహీ నవరాత్రుల వేడుకలు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 4**

కనిగిరి కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న వారాహీ అమ్మవారి నవరాత్రుల వేడుకలు శుక్రవారం పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసాయి. శ్రీ చండీ యాగ సహిత వారాహీ నవరాత్రులు, పూర్ణాహుతి కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. వేదపండితులు రావినూతల రమేష్ శర్మ బ్రహ్మంత్వమున వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, ఆర్యవైశ్య సత్రాల సముదాయం జాతీయ ఛైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, శ్రీసద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, దేవస్థానం కమిటీ కార్యదర్శి కొప్పరపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరశింహరావు, వాగిచెర్ల వెంకటేశ్వర్లు,గొంట్ల మల్లికార్జున, సింగరాజు మాలకొండేశ్వరరావు, మారెళ్ళ ఉమాకాంత్, కంబాలదిన్నె శ్రీనివాసులు, రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునుల కృషి ప్రశంసనీయం

**మండల విద్యాశాఖ అధికారి రంగయ్య**

**పొదిలి, పెన్ పవర్, జూలై 4**

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునుల కృషి ఎంతో ప్రశంసనీయమని మండల విద్యాశాఖ అధికారి ఈ. వి. రంగయ్య అన్నారు మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలోని ఏ ఏ పాఠశాలలో పనిచేసే బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునిల కృషి వల్లనే పాఠశాల ప్రైమరీ మోడల్ స్కూల్ గా రూపుదిద్దుకుందని ఆయన చెప్పారు శుక్రవారం





పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునుల సన్మాన సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రంగయ్య మాట్లాడుతూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించి, విద్యాభివృద్ధికి గట్టి కృషిచేసిన ఉపాధ్యాయునుల ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినీలను శాలువలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిని కలసిన విజయలక్ష్మి



**పొదిలి, పెన్ పవర్, జూలై 4**

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని శుక్రవారం నాడు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి కలిశారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్కాపురం పర్యటనలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని విజయలక్ష్మి, ఆమె భర్త తెలుగుదేశం నాయకులు బెల్లంకొండ శ్రీనివాసరావు లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా వారు వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు వాటిలో ప్రధానంగా దేవస్థానాలకు సంబంధించిన సమస్యలను మంత్రితో చర్చించారు ఆయా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి రామనారాయణరెడ్డి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం విజయలక్ష్మి శ్రీనివాసరావు దంపతులు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, గిద్దలూరు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తదితరులను కూడా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# 5వ తేదీన తాటిచెర్ల మోటు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత.

**ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా కొత్త లైన్ల ఏర్పాటు చర్యలు.**

**విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని సహకరించవలసిందిగా విజ్ఞప్తి.**



**కొమరోలు పెన్ పవర్ జూలై 4**



కొమరోలు మండలంలోని తాటిచెర్ల మోటు లో గల 33 /11 కేవీ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఈ నెల 5వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుంచి 11:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా కొత్త లైన్లు ఏర్పాటు చేస్తున్నందువల్ల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయవలసి వస్తున్నదని ఆయన చెప్పారు. అందువల్ల తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని తాటిచెర్ల, నాగిరెడ్డిపల్లి, హసనాపురం,ముత్తరాసుపల్లె, దద్దవాడ ,గుండ్రెడ్డిపల్లి, నారాయణపల్లె ,అలసందలపల్లె, గోవింద పల్లె ,పొట్టి పల్లె, అక్కపల్లె, వెంకటం పల్లి ,కంకర వాణి పల్లె గ్రామాలకు ఈనెల 5వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 11:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయవలసి ఉన్నదని ఆయన తెలిపారు. కావున ఆయా గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని శ్రీనివాసులు కోరారు.

# ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అర్హతలకు తగిన ప్రమోషన్ ఛానల్ కల్పించాలి

## పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కు వినతిపత్రం సమర్పించిన అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్231/2023

**కొమరోలు పెన్ పవర్ జూలై 4**

గ్రామ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు వారి విద్యార్హత ఆధారంగా వారికి ప్రమోషన్ ఛానల్ కల్పించాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కు శుక్రవారం అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్( 231/2023)వినతి పత్రం సమర్పించారు. జే జే యం వాటర్ గ్రిడ్ పనుల శంకుస్థాపన కొరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం మార్కాపురం పర్యటన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి తో పాటు వచ్చిన రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ భూషణ్ ను కలిసిన అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు వారి విద్యార్ధులకు తగ్గ జె టి ఓ /ఈ ఏ గ్రేడ్ వన్ కేటగిరీలలో ప్రమోషన్ ఛానల్ కల్పించాలని వారు కోరారు. అంతేకాక రీజనలైజేషన్ లో భాగంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పై పెరుగుతున్న పని



భారాన్ని వివరిస్తూ జనాభా ప్రాతిపదికన కాకుండా ఇప్పటికే పంచాయతీరాజ్ పరిధిలో తాము నిర్వహిస్తున్న పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ,నీటిపారుదల ,రోడ్డు మరియు భవనాలు ,స్కూల్ ఎడ్యుకేషన్, హౌసింగ్ తదితర పలు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లకు వర్క్ లోడ్ బేసిక్ లో రేషనలైజేషన్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తమకు టెక్నికల్ పే స్కేల్ వర్తింప చేయాలని ,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సానుకూలంగా పరిశీలించి వాటి పరిష్కారానికి కృషిచేసి ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు తగిన విధంగా న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు . అందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ సానుకూలంగా స్పందిస్తూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి వారికి తగిన విధంగా న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారని ఇంజనీరింగ్ సంఘ సభ్యులు తెలిపారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండలం సూరవారిపల్లెలోని గ్రామ సచివాలయంలో సర్వేయర్ గా పనిచేస్తున్న పి తేజ తో పాటు పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కు వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్.

# పేద ప్రజల గుండెల్లో మోహనరంగాకు శాశ్వత స్థానం

## ఆకుపాటి వెంకటేష్ ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు



**పామూరు, పెన్ పవర్,జూలై4**

విజయవాడ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు పట్టణంలో ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వంగవీటి మోహన్ రంగా 78 వ జయంతి సందర్భంగా ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్, నీరుకట్టు రసూల్ కాపు నాయకులతో కలిసి రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలు, పేద ప్రజల గుండెల్లో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ వ్యాఖ్యానించారు.

# నేడే గిద్దలూరు నియోజకవర్గంలో ఒంగోలు ఎంపీ మాగుంట పర్యటన



**గిద్దలూరు పెన్ పవర్ జులై 4**

ఒంగోలు ఎమ్ పి మాగుంట శ్రీనివాస రెడ్డి శనివారం నాడు గిద్దలూరు లో పర్యటించ నున్నారు .ఆయన పలుఅభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. పట్టణంలోని 16వ వార్డు పాములపల్లె రోడ్డులో నిర్వహించే “సుపరిపాలనలో తొలిఅడుగు” కార్యక్రమంలో పాల్గోనను్న ఎంపీ పాల్గొంటారు. ఉదయం 8.30 లకు రాచర్ల మండలం, శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామిని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తో కలిసి దర్శించుకుని, అనంతరం ఆలయ అభివృద్ధి పై కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారన్నారు. ఉదయం 10.00 లకు గిద్దలూరు పట్టణం నుండి పాములపల్లె గ్రామానికి రూ కోటి ఎనభై లక్షలతో నిర్మాణం చేపట్టనున్న ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి నిర్వహించే భూమి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యేతో కలిసి పాల్గొంటారు అనంతరం ఉదయం 10.30 లకు గిద్దలూరు పట్టణం, 16వ వార్డులో రూ. 39 లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభిస్తారు. ఉదయం 11.00 లకు 16వార్డులో సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తో కలిసి పాల్గొంటారని ఆ ప్రకటనలో తెలిపారు

# మెగా పిటియంకి ఏర్పాట్లు పూర్తి

## మండల విద్యాశాఖాధికారి కొండారెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 4**



జులై 10 న నిర్వహించనున్న మెగా తల్లిదండ్రుల సమావేశానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి తెలిపారు శుక్రవారం మండలంలోని సిఎస్పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఆరెపాలెం ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులందరికీ మొక్కలను సరఫరా చేస్తున్నామని, విద్యార్థులందరూ ఆ మొక్కలను నాటి సంరక్షించి చెట్లు పెంచిన విద్యార్థులకు ప్రత్యేకంగా గ్రీన్ పాస్ పోర్టులు ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పచ్చదనంపై ఆసక్తి పెంపొందించాలని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు పిఎంశ్రీ పథకంలో భాగంగా సిఎస్పురం ఉన్నత పాఠశాలలో నోట్స్ మరియు గైడ్స్ అమలు కోసం రూ. 50,000 లు నిధులు వచ్చాయన్నారు. ఐఐటి మద్రాస్ వారి సహకారంతో ఉన్నత పాఠశాలలో విద్యా శక్తి కార్యక్రమం అమలు అవుతుందన్నారు. ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ మీద, విద్యార్థులకు మ్యాథ్స్, సైన్సు సబ్జెక్టుల మీద శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు విద్యార్థులకు రెమిడియల్ బోధనను ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ల ద్వారా ఆన్లైన్లో విద్యా శక్తిలో భాగంగా అందిస్తారని తెలిపారు అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధిఖారి రాజాల కొండారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసా బేగం , సిఆర్పి సతీష్ కుమార్ ఆయా పాఠశాలల ఉపాధ్యా యినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్ పరిశీలన



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 4**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ హుస్సేన్ బీ పరిశీలించారు అనంతరం ప్లాంట్ పనితీరు, నీటి శుద్ధి ప్రక్రియ, రక్షణ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం పాఠశాల అభివృద్ధిలో భాగంగా విద్యార్థుల ఆరోగ్య కోసం పాఠశాలలో ఫిల్టర్ నీరు అందుబాటులో ఉండడంవల్ల ప్లాంట్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు అనంతరం విద్యార్థులకు పరిశుభ్రత పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని నీటిని వృథా చేయకూడదని, నీటి వనరులను జాగ్రత్తగా వాడుకోవాలని అవగాహన కల్పించారు ప్రభుత్వము ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు అందరూ ఆనంద వ్యక్తం చేశారు పరిశీలించిన వారిలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# వైసీపీ నేతలను విమర్శించడానికే వచ్చావా పవన్

## రాజకీయ విమర్శల తోనే డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ ప్రసంగం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్

**మార్కాపురం ఆర్ సి ఇన్చార్జి పెన్ పవర్ జులై 4**



మార్కాపురం నియోజకవర్గంలో అనేక సమస్యలు తిష్ట వేసిన,ఆ సమస్యల పరిష్కారం పై కాకుండా కేవలం వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని తిట్టడానికే డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ ప్రసంగం అంతా సాగిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ శుక్రవారం న ఒక ప్రకటన లో ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రాంతం దశాబ్దాల కాలం నుండి అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని తెలిపారు.ఈ ప్రాంతంలో ఉండే అనేక రకాల సమస్యలు వాటిని పరిష్కారం చేసి,ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం ఇలా రాజకీయ విమర్శలతో కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగమంతా జగన్ ను తిట్టడానికే సరిపోయిందన్నారు. కేవలం ప్రతిపక్షాలను విమర్శిం చడానికి అయితే వ్యయ ప్రయాసలతో కూడిన పర్యటనలు అవసరంలేదని హితవు పలికారు.ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి కోసం పాటుపడాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి సయ్యద్ జావీద్ అన్వర్ సూచించారు.

# కొమరోలులో ప్రారంభమైన మొహరం సరిగేసులు

## శుక్రవారం నిర్వహించిన చిన్న సరిగేసు సందర్భంగా గుండాన్ని వెలిగించిన ముజావర్లు.

## రాత్రి 10:00 నుంచి పట్టణ వీధులలో పీర్ల ఊరేగింపు.







**కొమరోలు పెన్ పవర్ జూలై 4**

కొమరోలు మొహరం సరిగేసులు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. శుక్రవారం కొమరోలు లోని రెండు పీర్ల చావడిలలో చిన్న సరిగేసును నిర్వహించారు .ఆ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం మధ్యాహ్నం పెద్ద పీర్లచావిడిలో ఫాతెహాలు నిర్వహించి భక్తులకు తబ్రూక్ (ప్రసాదం )ను పంపిణీ చేశారు. యువకులు అగ్నిగుండానికి కలప దుంగలను ట్రాక్టర్లతో తరలించగా, సాయంత్రం 6 గంటల సమయంలో ముజావర్లు, భక్తులు కలిసి అగ్ని గుండాన్ని వెలిగించారు. రాత్రి 10:00 నుంచి పీర్లను అలంకరించి పట్టణంలోని వీధులలో తప్పెట్ల మోతలతో ఊరేగింపు నిర్వహించారు. శనివారం పగలు సరిగేసును నిర్వహించి ,ఆదివారం పెద్ద సరిజేసును నిర్వహించనున్నట్లుగా ముజావార్లు తెలిపారు. సోమవారం షహజత్ కార్యక్రమాన్ని నిర్వహించి పీర్లను స్నానానికి తరలిస్తామని ముజావర్లు తెలిపారు.

# అన్నీ రకాల మందులు అందుబాటులో



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 4**

పశువులు కు అవసరమైన అన్ని రకాల మందులు పశువైద్య శాలలో అందుబాటులో ఉన్నట్లు పోకూరు పశు వైద్యాధికారి డాక్టర్ యస్. సుధాకర్ తెలిపారు . శుక్రవారం నలదలపూరు గ్రామంలో సన్న జీవాల రైతులకు అవగాహనా కలిపిస్తూ నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం హాస్పిటల్ లో అన్నీ రకాల, మందులు , టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు . గొర్రెలు మేకల కాపారులు సకాలంలో ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని అలాగే ప్రభుత్వం సంవత్సరములో రెండు సార్లు నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తుందని సన్న జీవాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు . డివర్మింగ్ మందులు తాపించడం వలన గొర్రెలు మేకలలో గుండ్రటి పురుగులు, లివర్ ఫ్లూక్స్, మరియు బద్దెపురుగులు నశించి ఆరోగ్యం గా ఉండి త్వరగా చూడు కట్టడం, పునరుత్పత్తి లో సమస్యలు లేకుండా ఆరోగ్యం గా ఉండే పిల్లలు పుడుతాయని మరియు తొందరగా బరువు పెరుగుతాయని తెలియజేశారు .ఈ కార్యక్రమం లో మన్నం కృష్ణ, మన్నం సుబ్బారావు, నవులూరి కృష్ణయ్య, అత్తోట సురేష్ అత్తోట రవి, కాపులూరి అంకయ్య రైతులు పాల్గొన్నారు నలదలపూరు రైతు సేవా కేంద్రం పశు వైద్య సహాయకులు మనోహర్, దినేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ముత్తుముల స్వంత నిధులతో వృద్ధుడికి రూ. 4 వేలు పెన్షన్ పంపిణి

**గిద్దలూరు పెన్ పవర్ జులై 4**



గిద్దలూరు పట్టణం, 2వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా 2 వ తేదీన బుధవారం ఉదయం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఇంటింటికి పర్యటిస్తున్న సమయంలో మోడీగారి పుల్లయ్య అనే వృద్ధుడు తనకు పెన్షన్ రావటంలేదని ఎమ్మెల్యే కు తెలియచేయగా వెంటనే ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అధికారులకు ఫోన్ చేసి విచారించగా నూతన పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకునేందుకు వెబ్సైట్ ఓపెన్ కాలేదని తెలుపగా, నూతన పెన్షన్ మంజూరు అయ్యేంత వరకు తన స్వంత నిధుల నుండి ప్రతీ నెల రూ. 4 వేల రూపాయలు పెన్షన్ అందచేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషావలి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మైనారిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా, వలసాని వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, అంకయ్య, జిల్లెల్ల సంపత్ కుమార్, యక్కంటి సుబ్బారాయుడు, తదితర టీడీపీ నాయకులు శుక్రవారం ఉదయం 2వ వార్డులోని మోడిగారి పుల్లయ్య ఇంటి వద్దకు వెళ్లి రూ. 4 వేల రూపాయలు పెన్షన్ అందచేశారు. ఈ సందర్భంగా పెన్షన్ తీసుకున్న మోడీగారి పుల్లయ్య ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## కాంగ్రేస్ పార్టీ సమన్వయ కర్తగా పాలపర్తి విజేష్ రాజ్



ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జులై 4

నియోజకవర్గ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా పాల పర్తి విజేష్ రాజ్ నియ మితులయ్యారు. జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు రాలు వైఎస్ షర్మిలా రెడ్డి పాలపర్తి విజేష్ రాజ్ ను యర్రగొండపాలెం నియో జకవర్గ సమన్వయకర్తగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులుజారీ చేసారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సేవలందించిన మాజీ శాసనసభ్యుడు పాలపర్తి డేవిడ్ రాజు రాజకీయ వారసుడిగా రాజకీయ అరంగేట్రం చేసిన విజేష్ రాజ్, 2024ఎన్నికలలో యర్రగొండపాలెం సీటు ఆశించి సంతనూతలపాడు నుంచి పోటీచేసారు. ఈ సందర్భంగా విజేష్ రాజ్ మాట్లాడుతూ తన తండ్రి చేసిన సేవలు నాకు స్ఫూర్తిదాయకమని,ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ, యర్రగొండపాలెం ప్రజల కోసం తాను పని చేస్తానని,ఈ బాధ్యత ఇచ్చిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డికి, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదాకు కృతజ్ఞతలుతెలిపారు.

## పేడ దిబ్బలు తొలగించాలి



పీసీపల్లి పెన్ పవర్ జూలై 4

బహిరంగ ప్రదేశాల్లో, రోడ్డు పక్కన ఉండే పేడ దిబ్బలను తొలగించాలని ఎంపీడీఓ హనుమంతరావు తెలియజేశారు . శుక్రవారం వేపగుంపల్లి , వెంగళాయపల్లి, పెద ఇర్లపాడు , గుంటుపల్లి గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు పక్కన ఉన్న పేడ దిబ్బలను గమనించి వెంటనే తొలగించాలని గ్రామస్తులకు తెలిపారు. పేడ దిబ్బల వలన సీజన్ లో అంటువ్యాధులు ప్రభలుతాయని చెప్పారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించారు. ఆయన వెంట ఇఓఆర్డీ ఎస్ రాం ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి షేక్ షర్మిల ఉన్నారు.

## అర్ధవీడు మండలంలో 4వ తేదీ నుంచి మొహరం సరిగేసులు ప్రారంభం

### పాపినేని పల్లెలో నాలుగు లక్షల రూపాయలతో కొత్త పీరు







అర్ధవీడు, పెన్ పవర్ జూలై 4

అర్ధవీడు మండలంలోని పలు గ్రామాలలో ఈ నెల 4వ తేదీ నుంచి మొహరం పర్వదిన సరిగేసులను నిర్వహించేందుకు ముజావర్లు నిర్ణయించారు. మండలంలోని పాపనపల్లి గ్రామంలో మోదాల ఈశ్వరయ్య కుమారుడు మోదాల వెంకటరామయ్య నాలుగు లక్షల రూపాయలతో కొత్త పీరును చేయించారు. నూతన పేరుకు భక్తులు మేళతాళాలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో ఉన్న పేర్లతో పాటు కొత్త పీరు రావడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్న సరిగేసు రోజున పీర్ల ముందు ఏర్పాటు చేసిన గుండాన్ని వెలిగిస్తారని, పెద్ద సరిగేసు రోజున పెద్ద ఎత్తున మొద్దులను గుండాలకు తరలించి నిప్పు పెడతారు. అదేరోజు సాయంత్రం నుంచి పీర్ల చావిడులలో జరిగే ఫాతెహా కార్యక్రమాలకు భక్తులు కుల మతాలకు అతీతంగా అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులను తీర్చుకుంటారని వారు తెలిపారు. సందర్భంగా భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరిస్తారు. భక్తులు గుండం చుట్టూ ప్రదక్షిణలు చేసి ప్రార్థిస్తారు. తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి అలంకరించిన పీర్లను వీధులలో ఊరేగించి 6 తేదీ ఉదయం 8 గంటలకు తిరిగి పీర్ల చావిడులకవ చేరుస్తారు. అదేరోజు సాయంత్రం 4గంటల నుంచి పీర్లను వెలికి తీసి మేళ తాళాలు, తప్పెట్లతో ఊరేగింపు నిర్వహించి అనంతరం స్నానానికి తరలిస్తారు. ఆ సందర్భంగా పీర్ల సావిడిల ముందు గల అగ్ని గుండంలోని నిప్పు కణాలపై యువకులు, భక్తులు నడిచి తమ భక్తిని చాటుకుంటారు. ఈ కార్యక్రమాలకు కుల మతాలకు అతీతంగా ప్రజలు పాల్గొని మొహరం వేడుకలను జయప్రదం చేయాలని ముజావర్లు కోరారు.

# ప్రకాశంలో దాహార్తిని తీరుస్తాం

### రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్

### వెలుగొండ ప్రాజెక్టు పూర్తీ అయితే జిల్లా సస్యశ్యామలమౌతుందని: మంత్రి ఆనం

### గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నేడు ఈ ప్రాజెక్టు వ్యయం నేడు రూ.1290 కోట్లకు పెరిగింది: మంత్రి డోలా

### ప్రాజెక్టు కింద పనులు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రి వచ్చి శంకుస్థాపన చేయటం సంతోషకరం: మాగుంట













మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 4

ప్రకాశం జిల్లాలో జల జీవన్ మిషన్ పనులు పూర్తయ్యేలా తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చెప్పారు. సంవృద్ధిగా నీరు వుండి, వలసలు లేని ప్రకాశం జిల్లాను తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. రూ.1290 కోట్లతో ఈ పథకం కింద చేపట్టే పనులకు శు క్రవారం మార్కాపుర%ళి% లో ఆయన జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఇదే కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఉప ముఖ్యమంత్రి నివాళి అర్పించారు. ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, గుంటూరు, కర్నూలు, నెల్లూరు మూడు జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాలను సమకూర్చి దశాబ్దాల క్రితం ప్రకాశం జిల్లాను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాలో అన్నీ ప్రాంతాలు నాటి నుండి నేటి వరకు వెనుకబడిన ప్రాంతాలని, అలాగే దాహార్తికి ఎదురుచూస్తున్న ప్రాంతాలని అన్నారు. జిల్లాలోని దొనకొండ ప్రాంతంలో లక్షలాది ఎకరాలు ఖాళీగా ఉన్నాయని, ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఈ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని రాష్ట్ర విభజన సమయంలో చెప్పడం జరిగిదన్నారు. ఈ ప్రాంతంలోని వెలుగొండ ప్రాజెక్టు పూర్తీ అయితే ఈ జిల్లా లోని అన్నీ ప్రాంతాల్లో ప్రాజెక్టు ద్వారా సస్యశ్యామలమౌతుందని మంత్రి తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అయితే ప్రకాశం జిల్లాతో పాటు ప్రక్కన నెల్లూరు జిల్లా లోని ఉదయగిరి, ఆత్మకూరు ప్రాంతాలకు కుడా సాగునీరు, త్రాగు నీరు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనతో వెలుగొండ ప్రాజెక్టు ప్రాధాన్యతను గుర్తించడం జరిగిందన్నారు. జల్ జీవన్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే, గత ప్రభుత్వం కేవలం రెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేయడం జరిగిందన్నారు. నేడు ప్రకాశం జిల్లాలలో 578 పశ్చిమ ప్రాంత ఆవాసాలకు రక్షితనీటి సరఫరా చేయుటకు 1290.00 కోట్ల అంచనా వ్యయంతో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా చేపట్టనున్న ఈ ప్రాజెక్టు శంఖుస్థాపనకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రావడం ఎంతో సంతోషదాయకమన్నారు. రానున్న రోజుల్లో ప్రకాశం జిల్లాను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా పనిచేస్తున్నదన్నారు. డోలా శ్రీ బాల వీరంజనేయ స్వామి మాట్లాడుతూ, పశ్చిమ ప్రకాశం ప్రజల దాహార్తిని తీర్చేందుకు 2018కి ముందే నాటి ఎన్డీఏ ప్రభుత్వం ఈ త్రాగునీటి సరఫరా ప్రాజెక్టుకు రూ. 650 కోట్లు కేటాయించిందని, 2019 లో మళ్లీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి ప్రాజెక్టు పూర్తయ్యేదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నేడు ఈ ప్రాజెక్టు వ్యయం నేడు రూ.1290 కోట్లకు పెరిగిందన్నారు. ఏడాదిలోనే ప్రకాశం జిల్లాలో రూ.165 కోట్లతో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మాణం చేశామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతిలోకి సేవలందిస్తున్నామని, ఇచ్చిన మాటకు ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. అవినీతి రహిత పాలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి అన్నారు. ఈ ప్రాజెక్టు ఫేజ్ 2 కింద తూర్పు ప్రకాశం ప్రాంతానికి కూడా త్రాగునీరు అందించాలని ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కోరారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి జలజీవన్ మిషన్ పథకం కింద రూ.60 వేల కోట్లను కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ పథకాన్ని మరో రెండేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొడిగించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రధానమంత్రితోనూ, కేంద్ర జల వనరుల శాఖ మంత్రితోనూ మాట్లాడి ఆ మేరకు సఫలీకృతులైనట్లు చెప్పారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం నిధులు కేటాయించి అమలు చేసే ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలో ఈ ప్రాజెక్టు కింద పనులు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రి వచ్చి శంకుస్థాపన చేయటం సంతోషకరమన్నారు. ప్రకాశం జిల్లాలో రెండో విడతను కూడా ఈ పథకం కింద చేపట్టేలా ఉప ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో అత్యధికంగా నీటి ఎద్దడి కలిగిన జిల్లాల్లో ప్రకాశం జిల్లా ఒకటని, ముఖ్యంగా మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, ఎర్రగొండపాలెం ప్రాంతాలలో తీవ్రమైన త్రాగు నీటి కొరత ఉందని, ఈ త్రాగునీటి సమస్యలకు స్వల్పకాలిక పరిష్కారంగా గత రెండు దశాబ్దాలుగా త్రాగునీటిని ట్యాంకర్ల ద్వారా దాదాపు 70 శాతం ఆవాసాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో ఉన్న ఈ తీవ్ర త్రాగునీటి ఎద్దడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్థిరమైన నీటి వనరులైన వెలిగొండ, రామతీర్థం, గుండ్లకమ్మ జలాశయాల నుండి శు ద్ధిచేసిన త్రాగునీటిని సరఫరా చేయడానికి నిర్దేశిస్తూ ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది. ఇందులో భాగంగా వెలిగొండ జలాశయం నీటిని పెద్ద మొత్తంలో శుద్ధిచేసి జిల్లాలోని 7 నియోజక వర్గాలలో 1386 ఆవాసములకు ఇంటింటికి కుళాయిల ద్వారా సరఫరా చేయడం కొరకు ప్రతిపాదించిందన్నారు. మొదటి దశలో భాగంగా రూ 1290.00 కోట్ల అంచనా వ్యయంతో ప్రకాశం జిల్లాలలో 578 పశ్చిమ ప్రాంత ఆవాసాలకు రక్షితనీటి సరఫరా జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా మంజూరు చేయడం జరిగిందన్నారు. నల్లమల సాగర్ (పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్) జలాశయం నుండి కృష్ణా నది నీటిని రాపిడ్ సాండ్ ఫిల్టర్లచే శుద్ధి చేసి పైప్ లైన్ల ఏర్పాటుచేసి ఇంటింటికీ కుళాయిల ద్వారా త్రాగు నీరు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లాలలోని గిద్దలూరు, యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, దర్శి, కొండెపి మరియు కందుకూరు శాసన సభ నియోజక వర్గాల ప్రజలకు సగటున ప్రతి వ్యక్తికి రోజుకి 55 లీటర్ల సురక్షిత త్రాగు నీరు సరఫరా చేయడం జరుగుతుంది. పథకం నిర్మాణం పూర్తి చేసిన తరువాత 12 సంవత్సరాలు వరకు నిర్వహణ బాధ్యతలు నిర్మాణ ఏజెన్సీ నిర్వహించెదరని తెలిపారు. ఈ పద్ధకంలో భాగంగా ఇప్పటికే ఉన్న 77,663 కుళాయిలతో పాటు కొత్తగా 59,603 కుళాయిలను ఏర్పాటుచేసి దాదాపు 1,37,266 ఇళ్ల కు మంచి నీటి ని సరఫరా చేయడం జరుగుతుంది. ఈ పథకం ద్వారా 6.73 లక్షల మంది ప్రజలకు నీటి సమస్య తీరనున్నదని తెలిపారు. ఈ ప్రాజెక్టు లో భాగంగా 140 ఎం ఎల్ డి రాపిడ్ సాండ్ ఫిల్టర్లను గొట్టిపడియ వద్ద నిర్మాణం చేస్తున్నారు. 31 మంచి నీటి సరఫరా క్రమబద్ధించే మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకల నిర్మాణం చేయబోతున్నారు. అదే విధంగా మరో 334 మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకులను గ్రామాల్లో నిర్మాణం చేయబోతున్నారు. దాదాపు 4866 కి. మీ పొడవు మంచి నీటి పైపు లైన్లు నిర్మాణం చేయనున్నారు. వచ్చే 24 నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేయనున్నారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా జలజీవన్ మిషంలో భాగంగా ఇప్పటివరకు 1546 పనులను రూ. 1601 కోట్ల వ్యయంతో గుర్తించి, 1086 పనులు పూర్తి చేసుకోవడం జరిగింది. మిగిలిన 460 పనులు వివిధ దశలలో ఉన్నాయి. వీటి ద్వారా మొత్తం 4,27,056 గృహాలకు ఇంటింటికి కుళాయి ద్వారా నీటిని పంపిణీ చేయనున్నారని ఇన్ చార్జి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, ఎస్ ఎన్ పాడు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, డా. ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, ముత్తుముల అశోక్ కుమార్, బి ఎన్ విజయకుమార్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏపీ లైవ్ స్టాక్ డెవలప్ మెంట్ ఏజెన్సీ చైర్మన్ షేక్ రియాజ్, ఎపి మాల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా విజయకుమార్, పంచాయతి రాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శశి భూషణ్, ఆ శాఖ కమిషన్ కృష్ణ తేజ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వంగవీటి మోహన్ రంగా

# 78వ జయంతి వేడుకలు





సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 4

స్థానిక మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్ రంగా 78 వ జయంతి వేడుకలను భాణ సంచాల శబ్దంతో, జోహార్ వంగవీటి మోహన్ రంగా నినాదాలతో అభిమానుల కేరింతల మధ్య శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మోహన్ రంగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రంగా జయంతి గుర్తుగా భారీ కేక్ కట్ చేసి రంగా జీవితం, పోరాటాలను గుర్తు చేసుకున్నారు కేక్, స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా పలువురు రంగా అభిమానులు మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా సామాజిక సమానత్వం కోసం, అన్యాయానికి వ్యతిరేకంగా, పేదల హక్కుల కోసం పోరాడిన ఉదాత్తమైన పోరాట గాథ అని అన్నారు ఈ తరం యువతకు మార్గదర్శకమని అన్నారు బలహీన వర్గాల కోసం నిష్కల్మషం గా పోరాడిన యోధుడు వంగవీటి మోహన్ రంగా ఇప్పటికి కూడా ప్రజల గుండెల్లో ఆశాజ్యోతిగా వెలుగొందుతున్నారని, ఆయన చేసిన కృషి మనవలేనిదని ఆయన చూపిన ధైర్య సాహసాలు సామాజిక ఉద్యమాల పట్ల కట్టుబాటు సామాజిక సమానత్వం కోసం, దళితులు మరియు వెనుకబడిన వగల కోసం చేపట్టిన ఉద్యమాల ద్వారా ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని కొనియాడారు ఆయన ఆదర్శాలను అనుసరించాలని సమాజంలో సామరస్యం సామాజిక న్యాయం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంగిశెట్టి పేరయ్య నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు తోటరామయ్య, రేనాటి వెంకటనారాయణ, కశీదు నారాయణ, మన్నేపల్లి నాగార్జున,రేనాటి వెంకటేశ్వర్లు, మన్నేపల్లి చిరంజీవి, రేనాటి శ్రీను, సంగిశెట్టి రవితేజ, తోట పవన్, దండే వినోద్, సంగిశెట్టి చిన్న ఆదెయ్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రవాణా పరంగా మెరుగైన సేవలు అందించాలి

### ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేంద్రబాబు

పొదిలి, పెన్ పవర్, జూలై 4

ప్రజలకు రవాణా పరంగా మెరుగైన సేవలు అందించాలని ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేంద్రబాబు చెప్పారు శుక్రవారం నాడు ఆయన పొదిలి డిపోను అకస్మికంగా తనిఖీ జరిపారు ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేంద్రబాబు డిపో గ్యారేజీ ని పరిశీలించారు అక్కడ కార్మికులకు అవసరమైన వసతి సౌకర్యాల గురించి కూడా క్షుణ్ణంగా పరిశీలించారు అలాగే బస్సులకు సంబంధించిన పరిశు భ్రతను పరిశీలించిన నాగేంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం బస్ స్టేషన్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలను సిబ్బందికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఈ డి నాగేంద్రబాబు వెంట డిప్యూటీ సిటిఎం రవికాంత్, పొదిలి డిపో మేనేజర్ వి శంకరరావు, అసిస్టెంట్ డిపో మేనేజర్ ధనలక్ష్మి తదితరులు ఉన్నారు



# వాడవాడలా ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి

# పుట్టినరోజు వేడుకలు

టిడిపి కార్యాలయంలో అంబరాన్ని అంటిన సంబరాలు

పలు సాంస్కృతి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించిన పార్టీ నాయకులు, ఇంటూరి అభిమానులు

పట్టణ కార్యాలయంలో మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ

మండల కేంద్రాలు, గ్రామాలు, పట్టణంలోని వార్డుల్లో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం

పిల్లలకు స్కూల్లో నోట్ బుక్స్, పెన్నులు, స్వీట్ హాట్ పంపిణీ

ఏరియా హాస్పిటల్ లో పండ్లు, స్వర్ణ స్వయంకృషి వికలాంగుల పాఠశాలలో పిల్లలకు భోజనం

ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి 49 పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు























**కందుకూరు పెన్ పవర్, జూలై 4:**

స్థానిక శాసనసభ్యులు, యువ నాయకులు ఇంటూరి నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను కందుకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గ్రామాల్లో వాడవాడల పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. గత రాత్రి జులై 3వ తేదీన తెలుగుదేశం పార్టీ నాయకుడు సోమినేని రవీంద్ర, తలతోటి మస్తాన్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాత్రి 12 గంటలకు పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటూరి అభిమానుల సమక్షంలో భారీ కేక్ ను కట్ చేసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఉదయం పుట్టినరోజు సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి ఆలయం వద్ద పార్టీ నాయకులు కొడాలి కోటేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అమ్మవారి గుడిలో అభిషేకం, పట్టణంలోని తూర్పు కమ్మపాలెం లో గల శ్రీ శ్రీ శ్రీ బంగారమ్మ తల్లి ఆలయంలో 17వ వార్డు నాయకులు పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పట్టణంలోని వెంకటనారాయణ బజార్ లో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాటుచేసిన కేకును పార్టీ నాయకులు అభిమానులు సమక్షంలో కేకును పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు కట్ చేసి ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లో మూడు పూటలా ప్రజలకు ఉచిత బోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు.

కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేకును పట్టణ, కందుకూరు మండల పార్టీ నాయకులు, తెలుగు మహిళలు కార్యకర్తల సమక్షంలో కట్ చేశారు.

అనంతరం మహిళలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో మహిళలకు అందజేశారు. కందుకూరు పట్టణంలోని ఏరియా హాస్పిటల్ లో, ఉలవపాడు మండల. గవర్నమెంట్ హాస్పిటల్ లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పార్టీ నాయకులు పంపిణీ చేశారు. పట్టణంలోని కోవూరు రోడ్ లో గల స్వర్ణ స్వయంకృషి వికలాంగుల పాఠశాలలో తెలుగుదేశం పార్టీ నాయకుడు సోమినేని రవీంద్ర, నెల్లూరు జిల్లా టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గుర్రం మాల్యాద్రి విద్యార్థుల తో కలసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు భోజనం సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. 23వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఎంపీపీ స్కూల్ శారదా నిలయం తలతోటి మస్తాన్ ఆధ్వర్యంలో కొత్తపాలెం ఎంపీపీ స్కూల్లో విద్యార్థులకు నోట్ బుక్స్ ను, ఆర్యవైశ్య నాయకుడు కాకుమాని ప్రవీణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్స్ లను, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ ఆధ్వర్యంలో జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వీట్ హాట్ ను పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన బడేవారిపాలెంలో పుట్టినరోజు వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. గుడ్లూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, ఉలవపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, జనిగర్ల నాగరాజు, పూరిమెట్ల గురునాథం , పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో ఏర్పాటు చేసిన భారీ కేకు కట్ చేసి పార్టీ నాయకులందరూ ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, నార్నె రోశయ్య, సోమినేని రవీంద్ర, తలతోటి మస్తాన్, అల్లం వెంకటేశ్వర్లు, పిడికిటి వెంకటేశ్వర్లు, కొడాలి కోటేశ్వరరావు, దామా వెంకటేశ్వర్లు, చిలకపాటి మధుబాబు, మేడ మల్లికార్జున, ముచ్చు శ్రీనివాసరావు, షేక్ రఫీ, కూనం నరేంద్ర, పసుపులేటి రమణయ్య, యడ్లపల్లి సుబ్బారావు, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, ముప్పవరపు వేణు, గోచిపాతల మోషే, రాయపాటి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, ఉన్నం కొండలరావు, ఉన్నం వీరాస్వామి, రవిచంద్ర, జియావుద్దీన్, కరిముల్లా, రూబీ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, అల్లం సుమతి, కంసాని మయూరి, దాక్షాయని, రాష్ట్ర, పార్లమెంటు అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలుగు మహిళ అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# అందరివాడు కంచర్ల రామయ్య

## నవ తరానికి మార్గదర్శి ఈనాడు రామయ్య

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ప్రకాశం రామయ్య

































**కందుకూరు పెన్ పవర్, జూలై 4**

తన వినూత్నమైన ఆలోచనలతో ఎప్పటికప్పుడు యువతరానికి నవతరానికి మార్గదర్శిగా మారారు ప్రకాశం రామయ్య. సాంకేతిక విద్య అప్పుడప్పుడే ఆ ప్రాంతానికి పరిచయం అవుతున్న కాలంలో కందుకూరు వేదికగా సాంకేతిక విద్యను పరిచయం చేసిన రామయ్యగా సుపరిచితులై ఈనాడు పేపర్ లో పనిచేసిన అనుభవం కష్టపడి మనస్తత్వం కలిగిన కంచర్ల రామయ్య విద్యా సామాజిక బాధ్యత మానవతా విలువల పట్ల పూర్తిస్థాయి నిబద్ధతతో 33 ఏళ్లకు పైగా సేవలో ఉన్న ఒక మహానుభావుడు డాక్టర్ కంచర్ల రామయ్య విలక్షణ పాఠశాల నిర్మాణం నుండి గ్రామీణ అభివృద్ధి వరకు ఆయన పాత్రను మాటల్లో వివరించడం కష్టం 1952 ఏప్రిల్ 1న జన్మించిన రామయ్య ఎంఏ గౌరవ డాక్టరేట్ కలిగిన విద్యావేత్తగా మాత్రమే కాకుండా సమాజాన్ని చైతన్యవంతం చేసిన జర్నలిస్టుగా దాతృత్వపు హృదయం కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందారు.

**పత్రికా రంగం నుండి ప్రజల అభ్యుదయానికి...**

జర్నలిస్టుగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన రామయ్య 1991లో కర్ణాటకలో ఆంధ్రప్రదేశ్ పత్తి రైతుల సంక్షోభాన్ని జాతీయస్థాయిగా చేర్చడం ద్వారా వెలుగులోకి వచ్చారు. ఈ విజ్ఞప్తి దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది అలా ఆయన జర్నలిజాన్ని సమస్య పరిష్కార మార్గంగా మలిచారు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం విలేజ్ రీకన్స్ట్రక్షన్ ప్రోగ్రాం ద్వారా పలు గ్రామాలను దత్తత తీసుకొని విద్యా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు అర్హత కలిగిన పేద విద్యార్థులకు ఉచిత విద్య వసతి భోజనం వంటి అవసరాల కోసం ఏటా ఎనిమిది లక్షల నుండి 10 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు పోలీసు అమరవీరుల పిల్లలకు ఉచిత సీట్లు జర్నలిస్టుల పిల్లలకు హాస్టల్ ఫీజులో 50% రాయితీ వంటి ఎన్నో మార్గాల్లో మానవీయ దృక్పథాన్ని చూపారు.

**గౌరవాలుః ప్రశంసలు.....**

గౌరవ డాక్టరేట్ కాస్మోపాలిటన్ యూనివర్సిటీ యూఎస్ఏ (2006). ఏఐ సీటీఈ ప్రశంసా పత్రం-ఉత్తమ విద్య ఆచరణల అమలుకు (2004). రాష్ట్ర రత్న అవార్డు 2002లో న్యూఢిల్లీలోని అఖిల భారత కాన్ఫరెన్స్ ద్వారా ఎడ్యుకేషనల్ లీడర్షిప్ అవార్డు మూడుసార్లు (2011,2012,2013) ఐఐటి ఢిల్లీ వేదికగా. జలెర్నింగ్ ఇన్నోవేషన్ అవార్డు గవర్నర్ నరసింహన్ చేతుల మీదుగా సుజనా ఫౌండేషన్ గోల్డ్ మెడల్స్ 2012,2013 లో విద్యార్థులకు అత్యధికంగా పురస్కారాలు అందించిన కళాశాలగా ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీకి గుర్తింపు. సామాజిక మార్పు కోసం సాంకేతిక విద్య ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల స్థాపన వెనుక ఆత్మవిశ్వాసం. డాక్టర్ కంచర్ల రామయ్య ప్రధాన లక్ష్యం విద్యను గ్రామీణ యువతకు అందుబాటులోకి తేవడం. అందుకే ఆయన స్థాపించిన ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ఆధునిక సాంకేతిక విద్యను తక్కువ ఖర్చుతో అధిక నాణ్యతతో అందించడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థుల కోసం నియమితంగా ఉచిత శిక్షణ శిబిరాలు ఉద్యోగానికి దిశగా వర్క్ షాప్ లు ప్రాజెక్టు ప్రదర్శన నిర్వహిస్తూ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలని ఒక విద్యా సంస్కరణల కేంద్రంగా మార్చారు.

**పేదవాడికి విద్య... ప్రగతిక బాట...**

అధికారంలో ఉండకపోయినా అధికారాన్ని మించిన ప్రభావాన్ని రామయ్య ప్రజల జీవితాలపై చూపారు. పేద విద్యార్థికి చదువు అందించడమే కాక ఉపాధి అవకాశాలు దిశగా మద్దతు ఇవ్వడం ద్వారా ఆయన సేవలో స్థిరమైన సామాజిక మార్పుకు మార్గం వేశాయి. అటు విద్యారంగం ఇటు సామాజిక సేవా రంగంలో ఆయన పేరు నిలిచిపోయింది. కంచర్ల రామయ్య జర్నలిస్టుగా పనిచేస్తుండగా 1994లో ఎన్టీఆర్ చేతుల మీదుగా కందుకూరు నియోజకవర్గం నుండి టిడిపి ఎమ్మెల్యే టికెట్ పొందినప్పటికీ కొన్ని అనివార్య కారణాలతో పోటీ చేయలేకపోయారు ఆ కలను 30 ఏళ్ల తర్వాత కుమారుడు కంచెర్ల శ్రీకాంత్ ఎమ్మెల్సీగా గెలుపొంది నెరవేర్చారు.

**తండ్రికి తగ్గ తనయులు...**

కంచల శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీ తెలుగు సాంకేతిక నిపుణుల విభాగంలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా 2008లో బాధ్యతలు స్వీకరించారు. 2009 అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ స్టార్ క్యాంపెనింగ్ కమిటీ సభ్యుడుగా పనిచేశారు. బ్రింగ్ బాబు బ్యాక్ బృందంలో కీలక సభ్యుడిగా ప్రధాన పాత్ర పోషించారు. 2014లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గం కందుకూరు మండలం నుంచి జడ్పిటిసి సభ్యుడిగా తెలుగుదేశం పార్టీ పోటీ చేసి 1848 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత ఈ మండలంలో టిడిపి విజయం సాధించడం ఇది రెండోసారి ప్రకాశం జిల్లా జడ్పిటిసి సభ్యుల అసోసియేషన్ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుంటూరు ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాల తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయి నాయకత్వ శిక్షణా కేంద్రమును ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో సెప్టెంబర్ 2015 న ఏర్పాటుచేసి నాలుగు సంవత్సరాల పాటు సుమారు 33 వేల మంది కి మూడు జిల్లాల నాయకులకు నాయకత్వ శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం ఐదు పార్లమెంట్ల సేవా మిత్రా శిక్షణ కింద నారా లోకేష్ 2017లో ఉత్తమ రాష్ట్రస్థాయి జడ్పిటిసి సభ్యుడిగా పురస్కారం అందుకున్నారు. కంచర్ల శ్రీకాంత్ 2023లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గము నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 34,110 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ మ్యూజియం తెలుగుదేశం పార్టీకి ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలమైన కంచుకోటగా భావించబడినప్పటికీ కంచర్ల శ్రీకాంత్ సాధించిన విజయం తెలుగుదేశం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని అందించింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ విజయం కంచర శ్రీకాంత్ నాయకత్వ నైపుణ్యాలు ప్రజలతో ఉన్న అనుబంధం మరియు తెలుగుదేశం పార్టీకి ఉన్న మద్దతును ప్రతిబింబిస్తుంది.

కంచర్ల రామయ్య పెద్ద కొడుకు డాక్టర్ విజయ్ శ్రీనివాస్ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్గా పని చేస్తూ అందరితో ఆప్యాయంగా పలకరిస్తూ కళాశాల సిబ్బందిని సొంత కుటుంబములాగా చూసుకుంటారని పేరు ఉంది. ప్రకాశం కళాశాల అధ్యాపకులు, మిత్రులు శ్రేయోభిలాషులు తండ్రి పెంపకం అలాంటిది అని అందరూ గొప్పగా చెప్పుకుంటారు.

**కంచర్ల ఫౌండేషన్...**

కంచర్ల ఫౌండేషన్ను స్థాపించి కందుకూరు నియోజకవర్గం మరియు గ్రామీణ ప్రాంతాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు కంచర్ల ఫౌండేషన్ చేసిన సేవా కార్యక్రమాల్లో కొన్ని పరిశీలిద్దాం. కంచర్ల ఫౌండేషన్ ద్వారా రోబోటిక్స్ పై ఉచిత అవగాహన శిక్షణ కందుకూరు నియోజకవర్గంలో 22 జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించారు సుమారు పదివేల మంది విద్యార్థులు శిక్షణ మరియు సర్టిఫికెట్స్ పొందారు కంచర్ల ఫౌండేషన్ సంయుక్తంగా వెటర్నరీ అంబులెన్స్ ను నడపడం జరిగింది కందుకూరు నియోజకవర్గంలో దాదాపు 70 వేల మొక్కలను నాటారు కందుకూరు నియోజకవర్గంలో 60 కి పైగా రక్తదాన శి బిరాలు నిర్వహించారు కందుకూరు నియోజకవర్గంలో దాదాపు 30 మెడికల్ క్యాంపులు నిర్వహించారు. టి సందీప్ (క్యాన్సర్ రోగి) బీటెక్ విద్యార్థికి తెనాలి ఇంజనీరింగ్ కళాశాల కంచర్ల ఫౌండేషన్ విరాళంగా 1.23 లక్షల రూపాయలను అందించారు.

భాస్కర్ మెడికల్ కాలేజీ మొయినాబాద్ రంగారెడ్డి జిల్లా నుండి రేణుక కు రెండవ సంవత్సరం ఎంబిబిఎస్ కంచర్ల ఫౌండేషన్ నుండి ఎంబిబిఎస్ ని పూర్తి చేయడానికి కాలేజీ ఫీజు ఒక్కొక్క సంవత్సరానికి 20,000 నాలుగు సంవత్సరాలు అందించారు. జాతీయస్థాయి కోకో కు ఎంపికైన పొంగులూరు నుండి భాష మరియు చేజర్లయ్య పేద విద్యార్థులకు కంచర్ల ఫౌండేషన్ ద్వారా 10,000 రూపాయలు అందించి జాతీయస్థాయి క్రీడలు కార్యక్రమంలో పాల్గొనడానికి భరోసా అందించారు. డి నాగిరెడ్డి ధర్మవరం మాజీ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర మంత్రివర్గంలో కూడా మంత్రిగా పనిచేశారు కానీ ఇప్పుడు పేదరికంలో ఉన్నారు కంచర్ల ఫౌండేషన్ ద్వారా అదవేల రూపాయలు నాగిరెడ్డి కొడుకు ఆపరేషన్ యొక్క వైద్య ఖర్చులకు అందించారు. శ్రీలంకలో నుండి విజేతగా వచ్చిన విసు కోటి వేణు అంతర్జాతీయ క్రీడలకు వికలాంగుల విభాగంలో ఎంపికయ్యారు షార్జాలో జరిగిన లెవెల్ స్పోర్ట్స్ ఈవెంట్ ఇంటర్నేషనల్ లో పాల్గొనడానికి 25వేల రూపాయలు సహాయం కంచర్ల ఫౌండేషన్ అందించింది. దాసరి లక్ష్మీ కుమార్ ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ విద్యార్థికి 40,000 మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల రూపాయలు ఆరు మంది మెడికల్ విద్యార్థులకు అందజేశారు. పి మల్లికార్జున జరుగుమల్లి మండలం సంబంధించి కిడ్నీలోకి 50 వేల రూపాయలు అందించారు. ఎస్సీ బీసీ గవర్నమెంట్ హాస్టల్ విద్యార్థులకు కందుకూరులో వారి ఆరోగ్యం తనిఖీ కోసం ఉచిత హెల్త్ కార్డ్స్ కంచెర్ల ఫౌండేషన్ తరపున అందించారు. డాక్టర్ కంచర్ల రామయ్య స్వార్థరహిత సేవలతో విద్యాభివృద్ధికి చేసిన కృషితో ఒక మానవత వాది నాయకుడిగా వెలుగొందారు. ఆయన నడిపిన మార్గం భావితర విద్యావేత్తలకు సామాజిక కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు ఒక్కరే మారిపోతే సమాజం మారదు కానీ ఒక్కరు మారిన చోట మార్పు మొదలవుతుంది అనే మాటలను నిజం చేసిన నేత డాక్టర్ కంచర్ల రామయ్య. కంచర్ల రామయ్య భౌతికంగా దూరమైనప్పటికీ అందరి మనసులో ఎప్పటికీ చిరంజీవి గానే ఉంటారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# కరేడు గ్రామసభ రచ్చ రచ్చ

:మా భూములు మా ఇండ్లు ఇవ్వము తేల్చి చెప్పిన రైతులు
:రైతుల ఇష్టం లేకుండా ఒక్క ఎకరా కూడా తీసుకునే దమ్ము ధైర్యం ఎవరికి లేదు
:ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు
:రైతులకు మద్దతు తెలియజేసిన వైసిపి, వామపక్షాలు,కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ








**కందుకూరు పెన్ పవర్, జూలై 4**

రైతుల ఇష్టం లేకుండా ఒక్క ఎకరా కూడా తీసుకునే దమ్ము ధైర్యం ఎవరికీ లేదని ప్రకాశం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అన్నారు. కరేడు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భూ సేకరణ పై శుక్రవారం గ్రామ సర్పంచి వెంకటేశ్వర్లు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు హాజరయ్యారు. 3 పంటలు పండే మా భూములు, రామకృష్ణాపురం, ఉప్పరపాలెం, పొట్టేనుగుంట ఇళ్లను ఇవ్వమని, వేలాదిమంది కరేడు ప్రజలు, గ్రామ సభ దగ్గర మాట్లాడుతూ నిరసన వ్యక్తం చేశారు. 3000 మంది అర్జీలు అందజేశారు. ప్రాణాలైనా ఇస్తాం అని, భూములను మా ఇళ్లను వదిలి మేము వెళ్ళము. మీకు మా భూములను ఇండోసోల్ కంపెనీకి, ఇవ్వాలనుకుంటే, ఆ శవాలపై నడిచి వెళ్లి, భూములు కట్ట పెట్టండి అని కరాకండిగా తేల్చి చెప్పారు. బలవంతంగా భూసేకరణ చేసినట్లయితే, కొంతమంది ఆత్మహత్యలు చేసుకుని మా భూములను కాపాడుకుంటామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ రైతులకు అండగా నిలిచి, బలవంతంగా భూములు తీసుకోవద్దు, రైతులు ఎవరు కూడా భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేరని చెప్పారు. కంపెనీలు ముందు 70 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకు ఇస్తామని హామీలు ఇచ్చి అనంతరం మాట తప్పుతారని అన్నారు. రామాయపట్నం పోర్టు పనులు ప్రారంభించేటప్పుడు అరబిందో ఉంటే ప్రస్తుతం ప్రభుత్వ మారుగాని మరో కంపెనీ వచ్చిందని ముందున్న ఉద్యోగులను తీసివేస్తున్నారని ఇప్పుడు కూడా అలాగే జరుగుతుందని అన్నారు. రైతుల ఇష్టం లేకుండా ఇక్కడ ఏమి జరగదని ఒక్క ఎకరా కూడా తీసుకునే దమ్ము ధైర్యం ప్రభుత్వానికి లేదని శాసనమండలిలో తాను మీ తరపున గట్టిగా మాట్లాడతానని అన్నారు. పోరాట కమిటీ నాయకులు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ, బలవంతంగా భూసేకరణ జరిపితే, కరేడు ప్రజల ఆగ్రహానికి ప్రభుత్వం గురి కావాల్సి వస్తుందని, వెంటనే



ప్రకటన ఉపసంహరించుకోవాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ, ప్రజల అభిప్రాయాలను నేను తెలుసుకున్నానని, వెంటనే నిర్ణయం చెప్పే అధికారం నాకు లేదని, అభిప్రాయాలను పై అధికారులకు ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులలో, కరేడు పంచాయతీలో 16 వేల మంది ప్రజలు ఉన్నారని, భూములు ఉన్నవారు గ్రామసభకు 2000 మంది హాజరయ్యారని, 2000 మంది భూములు ఇండ్లు ఇవ్వము అని తెలిపారని, ఈ విషయాన్ని పంచాయతీ తీర్మానంలో పొందుపరుస్తున్నామని అధికారులు తెలియజేశారు. ఆందోళనకారులు దగ్గరిండి తీర్మానంలో రాయించారు. సిపిఎం పార్టీ గత నాలుగు రోజుల నుండి, నేటి పంచాయతీలోని దళితులు గిరిజనులు పల్లెకారులు పట్టపకార్లు అనేక బీసీ పేటలలో, ఇంటికి తిరిగి వ్యక్తిగత అర్జీలు వ్రాయించి గ్రామసభలో నిరసన వ్యక్తం చేయడానికి పెద్ద ఎత్తున కృషి చేశారు. ఈ కార్యక్రమంలో, నాయకులు అజిత్ రెడ్డి, రమణారెడ్డి, మాలకొండ రెడ్డి, నాగిరెడ్డి, సిపిఎం నాయకులు జి వెంకటేశ్వర్లు, జి వి బి కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత నేతిమహేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ఎంపీడీఓ వెంకటేశ్వరరావు



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 04**

మండల కేంద్రమైన గుడ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మీలత, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో వెంకటేశ్వర్లు మరియు పలువురు ఉద్యోగులు, స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొని అల్లూరి సీతారామరాజు గారి యొక్క త్యాగాలను, దేశభక్తిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో ఉన్నటువంటి అసమానతలను పోగొట్టడానికి మరియు సమన్యాయం అందించడానికి పాటుపడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలకీర్తి శంకర్, బ్రహ్మయ్య, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురందేశ్వరిని కలసిన కందుకూరు భాజపాశ్రేణులు



**కందుకూరు పెన్ పవర్, జూలై 4**

పట్టణంలోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు దివంగత కంచర్ల రామయ్య కుటుంబాన్ని పరామర్శించుటకు వచ్చిన రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యురాలు, భాజపా కేంద్ర కమిటీ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో ఉన్నం భాస్కరరావు, భాజపా పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వర ప్రసాదరావు, నియోజకవర్గ సహ సమన్వయకర్త జొన్నాదుల సురేష్, సీనియర్ నాయకులు ముప్వల భూషయ్య తదితరులు ఉన్నారు.

## నట్టల నివారణ కార్యక్రమం

**కందుకూరు పెన్ పవర్, జూలై 4**

కొండముడుసుపాలెం గ్రామములో కార్యక్రమం గ్రామ ఉప సర్పంచ్ పొడపాటి. మహేష్, గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుమ్మా మాల్యాద్రి నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కందుకూరు ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్రమోహన్ పాల్గొని డెవర్మింగ్ మందులు ఎన్నిసార్లు తాపించుకోవాలి మందులు వలన కలిగే ప్రయోజనాలను సన్న జీవాల రైతులకు అవగాహనా కలిపించారు. కార్యక్రమం లో మండల పశు వైద్యులు డాక్టర్ యస్. సుధాకర్, రైతు సేవా కేంద్రం పశు వైద్య సహాయకులు శోభన్ బాబు, దామ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.



## గుడ్లూరులో ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి 49వ జన్మదిన వేడుకలు

### అధికసంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు







**గుడ్లూరు, పెన్ పవర్, జులై 04:**

మండల కేంద్రమైన గుడ్లూరులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు 49వ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి, ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేకును ఒకరికి ఒకరు తినిపించుకొని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటూరి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సంతోషంగా జీవించాలని అన్నారు. తను ఎమ్మెల్యే గా గెలుపొందినప్పటి నుండి నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. తదనంతరం అల్పాహార విందు ఏర్పాటుచేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు, యూనిట్ ఇంచార్జ్ పువ్వాడి వేణు గోపాల్, జిల్లా బీసీ సెల్ నాయకులు చిత్తారు మల్లికార్జున, రావూరి వేణు, కాపులూరి మాల్యాద్రి, తెలుగు యువత చెన్నారెడ్డి మహేష్, కాపులూరి శ్రీను, మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, పద్మ, మేకపోతుల రాఘవులు, చెరుకూరి సూర్యనారాయణ, దామా వెంకటేశ్వర్లు, మేకల మాల్యాద్రి, ఉమ్మడిపోలు హరిబాబు మరియు వివిధ గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిగర్ల నాగరాజు, వెంకటేశ్వర్లు, రమణమ్మలను శాలువాలతో సత్కరించిన జనసేన నాయకులు






**గుడ్లూరు, పెన్ పవర్, జులై 04**

మండల కేంద్రమైన గుడ్లూరులో టిడిపి కార్యాలయంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజును, మండల మహిళా అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లులను స్థానిక జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలసి, ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి పార్టీ నాయకులను గౌరవించడం అనేది పవన్ కల్యాణ్ ద్వారా మేము నేర్చుకున్న సంస్కారం అన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని గుడ్లూరు మండల టిడిపి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో భాగంగా వారిని శాలువాలతో సత్కరించడం జరిగిందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన బడుగు బలహీన వర్గాలకు చెందిన యువకుడని, ఆయన వారి తాతగారైన జనిగర్ల యానదయ్య రాజనీతి ప్రజ్ఞా పాటవాలు పుణికి పుచ్చుకున్నారన్నారు. సౌమ్యుడు మరియు కూటమి పార్టీల వారిని సమన్వయం చేసుకుపోగల సమర్ధుడని, ఇలాంటి వ్యక్తి మూడవసారి టీడీపీ మండల అధ్యక్షులుగా నియమించబడటం శుభపరిణామని అన్నారు. మండల టిడిపి మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, గ్రామపార్టీ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు ఇద్దరు కూడా టీడీపీ పార్టీ స్థాపన కాలం నుంచి పార్టీని అంటిపెట్టుకుని నిర్విరామంగా పార్టీకోసం పని చేసిన నేపథ్యం ఉన్న వ్యక్తులని కొనియాడారు. కపటం లేని మంచి వ్యక్తి ఉన్నం వెంకటేశ్వర్లు ఆయనకు కేవలం పార్టీ మీద అమితమైన ఇష్టం మాత్రమేనని, కూటమి పార్టీలను సమన్వయం చేసుకుని పోగల సమర్ధుడని అన్నారు. మహిళ అధ్యక్షురాలు రమణమ్మకు మహిళల ఇబ్బందులు, వారి బాగోగులు గురించి సంపూర్ణ అవగాహన ఉందని ఇలాంటి సమర్ధత గల వ్యక్తులకు మళ్ళీ అవకాశం కల్పించడం శుభ పరిణామంగా భావిస్తున్నామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల సమన్వయంతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అడుగుజాడల్లో నడవడానికి జనసేన పార్టీ తరపున మాకు ఎలాంటి భేషజాలు లేవని శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం బడుగు బలహీన వర్గాలకు చెందిన జనసేన నాయకులు తాటిపర్తి కోటి, గౌడపేరు రమేష్ చేతుల మీదుగా మండల టిడిపీ మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ ను శాలువాతో సత్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పువ్వాడి వేణు, రావూరి వేణు, కాపులూరి మాల్యాద్రి, మేకపోతుల రాఘవయ్య, మేకల మాల్యాద్రి, కొత్తపేట పద్మావతి, చిత్తారు మల్లికార్జున, మేకల మాల్యాద్రి తదితర టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ కంచర్ల రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన పురందేశ్వరి





**కందుకూరు పెన్ పవర్, జూలై 4**

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, శాసనమండలి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య (ఈనాడు రామయ్య) చిత్రపటానికి శుక్రవారం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించారు. తమ కుటుంబానికి రామయ్య కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పంటల బీమా పథకంపై రైతులకు అవగాహన కార్యక్రమం

**పెద్ద దోర్నాల పెన్ పవర్ జులై 4**

మండలం లోని చిన్నగుడిపాడు గ్రామం అగ్రికల్చర్ ఇన్సూరెన్సు కంపెనీ వారి ఆధ్వర్యంలో రైతులకు పునర్వ వ్యవస్తీ కరించ బడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని ప్రత్తి పంట సాగు చేసిన ప్రతి రైతు గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద పంట సాగు ధ్రువీకరణ పత్రం తీసుకొని, భూమి పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్,



బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని కామన్ సర్వీస్ సెంటర్ నందు పత్తి పంట కు ఎకరానికి రూ :2100 చొప్పున నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమం లో ఏఐసీ కంపెనీ బలరాం స్వామి గారు మాట్లాడుతూ నష్ట పరిహారం అంచనా గురించి, భీమా చేయబడు అంశాలు, భీమా వర్తించు సమయం, భీమా పొందడం గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ రాధాకృష్ణ గారు వి ఏ ఏహరిజన నాయక్, ఏ ఎల్ సి కంపెనీ ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించిన ఎస్పీ ఏ.ఆర్. దామోదర్



మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 4

ప్రకాశం జిల్లా మార్కాపురం ప్రాంతంలో జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.1290 కోట్లతో చేపట్టనున్న త్రాగునీటి పథకం శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కాపురం – తర్లుపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన హెలి పాడ్ వద్ద ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ పూల మొక్కను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. త్రాగునీటి పథకం శంకుస్థాపన మరియు అనంతర ప్రసంగం పూర్తయ్యిన తర్వాత ఉప ముఖ్యమంత్రి తిరిగి బయలుదేరారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన ఖరారైన దగ్గర నుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసి, పర్యటన ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకొని బందోబస్తు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో డీ–బ్రీఫింగ్ సమావేశమును మార్కాపురం డిఎస్పీ ఆఫీస్ వద్ద నిర్వహించారు. బందోబస్తు ఏర్పాట్లను





విజయవంతంగా పూర్తి చేసినందుకు సభా వేదిక వద్ద విధులు నిర్వహించిన సిబ్బందిని, ట్రాఫిక్ నియంత్రణలో ఉన్న అధికారులను, మహిళా పోలీసులు, హోంగార్డులు, కమ్యూనికేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ తదితర విభాగాల అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఒక పటిష్టమైన ప్రణాళికను రూపొందించుకొని, దానిని క్రమబద్ధంగా అమలు చేస్తే ఎంతటి క్లిష్టమైన కార్యక్రమమైనా విజయవంతంగా పూర్తి చేయవచ్చు.



ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమైనదని, ప్రతి స్థాయిలో ఉన్న సిబ్బంది సమర్థవంతంగా పనిచేయడం వల్లే ఈ పర్యటనను సజావుగా, ప్రశాంతంగా పూర్తిచేయగలిగాం అని తెలిపారు. పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల సమన్వయంతో ఉప ముఖ్యమంత్రి గారి పర్యటన విజయవంతంగా ముగిసిందని, అందుకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు,దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏ ఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పొట్లూరులో అభివృద్ధి కరపత్రాలతో ఇంటింటికి తెలుగుదేశం నాయకులు

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.





గుడ్లూరు, పెన్ పవర్, జులై 04

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మండలంలోని పొట్లూరు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు, మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు కరపత్రాల ద్వారా వివరిస్తూ, వారి నుండి విలువైన సలహాలు, సూచనలు, ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తెలుసుకుంటూ ఈ కార్యక్రమం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్లనాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరాజు, క్లస్టర్ ఇంచార్జిలు చిత్తారి మల్లికార్జున, ఉమ్మినేని సుబ్బారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మేకల మాల్యాద్రి, పాజర్ల టీడీపీ నాయకులు ఉమ్మడిపోలు హరిబాబు, గుండ్లపల్లి శివాజీ, పొట్లూరు గ్రామ నాయకులు సుబ్బారావు, మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత





కందుకూరు పెన్ పవర్, జూలై 4

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో లో 1973–74 సంవత్సరం 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ప్రతీ సంవత్సరం 10 వ తరగతి లో ప్రథమ, ద్వితీయ మార్కులు వచ్చిన వారికి ప్రోత్సహ బహుమతులు ఇచ్చే ఆనవాయితీ ప్రకారం ఈ సంవత్సరం కూడా మిత్ర బృందం బాల, బాలికల కు ప్రోత్సహ బహుమతులు ప్రధానం చేశారు.కందుకూరు బాయ్స్ హై స్కూల్ విద్యార్థి కనుమళ్ళ యువ కిరణ్ 517 మార్కులతో ప్రథమ విద్యార్థిగా నిలిచారు. అతనికి ప్రోత్సహక బహుమతి రూ. 10,000,కట్టా కిరణ్ 510 మార్కులు వచ్చిన ద్వితీయ విద్యార్థికి రూ.5000 ప్రోత్సహ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ లో 571 మార్కులతో ప్రథమ విద్యార్థినిగా వచ్చిన షేక్. షాజియా కు రూ. 10,000, 570 మార్కులతో ద్వితీయ విద్యార్థిని గా వచ్చిన జి.లక్ష్మీ ప్రసన్న కు 5000 ప్రోత్సహక బహుమతులను హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థినుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మంచిరాజు మురళీ, షేక్ సంధాని, ముచ్చెలి ఉమామహేశ్వరరావు,ఉప్పుటూరి వర ప్రసాద్, దామర్ల శ్రీనివాసరావు, ముప్పూరి. సూర్యనారాయణ, బెజవాడ చిరంజీవి శివకుమార్, గోనుగుంట సుబ్రహ్మణ్యం, చలువాది సత్యం, అక్కల ఉమా మహేశ్వరరావు, బొమ్మిశెట్టి కోటేశ్వరరావు, ఉరిమి వెంకట సుబ్బారావు, ఏకాంబరం సత్యనారాయణ,నాగబ్రహ్మాచారి, ముష్టాక్ అహమద్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 9 దేశవ్యాప్త సమ్మె – సిపిఎం మద్దతు




కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 04

దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వ సంస్థలు కాపాడాలని పిలుపునిస్తూ జులై 9న చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెకు సిపిఎం ఒంగోలు నగర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ప్రకటించింది. శుక్రవారం నాడు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ రమేష్ అధ్యక్షతన సుందరయ్య భవన్ లో జరిగిన నగర కమిటీ సమావేశ నిర్ణయాలను నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు పత్రికలకు విడుదల చేశారు. బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో తెచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ 26 వేలు అమలు చేయాలని , స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని , పని గంటలు తగ్గించాలని తదితర డిమాండ్ల సాధన కోసం కార్మిక వర్గం చేస్తున్న సమ్మెకు తాము సంఘీబావం తెలుపుతున్నామన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 10 పెంచాలని నిర్ణయం అప్రజాస్వామికమన్నారు. కార్మిక చట్టాలను మార్చి కార్మికులను కట్టు బానిసలుగా , మార్చుతున్నారని ఆరోపించారు. యజమానులకి అనుకూలంగా లేబర్ కోడ్లు తెస్తున్నట్లు ఆరోపించారు. అసంఘటితరంగ కార్మికులకు ఉన్న చట్టాలను కూడా తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలయితే యాజమాన్యం దయాదక్షిణ్యాలపై బతకవలసి వస్తుందన్నారు. అందుకనే కార్మిక వర్గం చేస్తున్న పోరాటానికి సిపిఎం పార్టీ మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. కార్మికులు అంతా ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నగర నాయకులు తంబి శ్రీనివాసులు, ఎన్ వీరాస్వామి, దామ శ్రీనివాసులు, టీ మహేష్ ,బివి రావు , తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల చదువులే పెద్దలకు ఆస్తి

### తలతోటి మస్తాన్ -విద్యార్థుల మధ్య ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు





కందుకూరు పెన్ పవర్, జూలై 4:

పిల్లల చదువులే వారి తల్లిదండ్రులకు పెద్ద ఆస్తి అని తెలుగుదేశం పార్టీ నాయకులు తల తోటి మస్తాన్ అన్నారు. పట్టణంలోని కొత్తపాలెం ప్రభుత్వ పాఠశాలలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను తలతోటి మస్తాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాగులను, పలకలు, నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను చిన్నారుల మధ్య నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. వారి విద్యా భవిష్యత్తుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి తోడ్పడాలని కోరారు. టీడీపీ నాయకులు తలతోటి మస్తాన్ మాట్లాడుతూ పిల్లలకు మంచి చదువులు కావాలంటే వారికి కావాల్సిన వసతులు కల్పించి మంచి చదువులు చదివించాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆశయం అని ఆయన ఆశయం కోసం పిల్లల చదువులకు కావలసిన వస్తువులను ఆయన పుట్టినరోజు సందర్భంగా అందించడం జరిగిందన్నారు. పేదల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు నారా లోకేష్ సహాయ సహకారాలతో కందుకూరు పట్టణ అభివృద్ధికి శ్రీకారం చుడుతూ ప్రజల మన్నులను స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పొందుతూ ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే ప్రజలకు చేస్తున్న మంచికి కందుకూరు యువత తోడుగా ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టినరోజు కేకును కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుబ్బారెడ్డి, తెలుగుదేశం యువత రాష్ట్ర కార్యదర్శి బెజవాడ ప్రసాదు, టిడిపి నాయకులు కల్లూరు శైలజ, ముచ్చు శ్రీనివాసరావు, చక్క కేశవ, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌తో కాశీనాథ్



మార్కాపురం ఆర్.సి ఇన్చార్జ్ పెన్ పవర్ జులై 4

మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో 1290 కోట్ల రూపాయల తో త్రాగునీటి ప్రాజెక్టుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ శంకుస్థాపనకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయనని మార్కాపురం జనసేన ఇన్చార్జి కాశీనాథ్ కలిసారు. కూటమి ప్రభుత్వంలో కలిసికట్టుగా పనిచేసుకోవాలని ఆయన సూచించినట్లు సమాచారం.

## పవన్‌కి ఘనస్వాగతం పలికిన కందుల,ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 4

రూ. 1290 కోట్ల విలువైన త్రాగునీటి పథకానికి శంకుస్థాపన చేసేందుకు ప్రకాశం జిల్లా మార్కాపురానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వచ్చారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కి హెలిప్యాడ్ వద్ద మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి,మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ లు ఘన స్వాగతం పలికారు. పూల గుచ్ఛం అందజేసి ఆహ్వానించారు.

# అమ్మవార్లకి ఆషాడం సారె






మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 4



సమరసత సేవా ఫౌండేషన్ మండల మహిళా కన్వీనర్లు, సభ్యులు 40 మంది ఆధ్వర్యంలో పట్టణంలోని అల్లూరి పోలేరమ్మ, కాలేజీ రోడ్డులో గల పోలేరమ్మ, కనకదుర్గమ్మలకు ఆషాడం సారె అందజేసారు. ఈ ఆషాడం సారే కార్యక్రమాన్ని ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు ఘన స్వాగతం తో మహిళలందరూ అమ్మవార్లకి భక్తిశ్రద్ధలతో సారే అందజేసి పూజలు చేశారు.ఈ సందర్భంగా కనకదుర్గమ్మ గుడి అర్చకులు మాట్లాడుతూ పంచాంగం ప్రకారం తెలుగు నెలల్లో ప్రతి నెలకు ఒక్కొక్క విశిష్టత ఉందని అందులో ఆషాడ మాసంలో అమ్మవారికి సారె మరియు వివిధ రకాల పూజలు చేయటం వలన శుభ ఫలితాలు వస్తాయని, ఈ మాసానికి దైవ బలం ఎక్కువ అని, ఈ మాసంలో మంత్రోచ్ఛరణ చేయడం వలన కుటుంబం అభివృద్ధి చెందుతుందని, పలు రకాల దోషాలకి హోమాల ద్వారా పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. మహిళా కన్వీనర్ గుంటక వనజాక్షి మాట్లాడుతూ ఈ ఆషాడ మాసంలో వాతావరణ మార్పుల కారణంగా ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో ఆరోగ్యం బాగుండాలని, వ్యవసాయ పనులకు అనుకూల సమయం కనుక పాడిపంటలు బాగా అభివృద్ధి చెందాలని గ్రామ దేవతలకు ఆషాడం సారే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు చిర్లంచర్ల బాలమురళీ కృష్ణ,వెంకటేశ్వర్లు, అల్లూరి రెడ్డి,ఆదినారాయణ, వెంకటరెడ్డి,చెన్నకేశవులు, శ్రీధర్ రెడ్డి, జిల్లా ధర్మ ప్రచారక్ అవిశినేని రమణయ్య,మహిళా కన్వీనర్లు రేణుక,మల్లీశ్వరి, భాగ్యలక్ష్మి,మరియు కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి పుట్టిన రోజు వేడుకలు

వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 4

చుండి ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరువు పల్లి మాల్యాద్రి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమినేని రవీంద్ర అధ్యక్షతన కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరువు పల్లి మాల్యాద్రి సొంత ఖర్చులతో మోడల్ ప్రాథమిక పాఠశాల చుండి లో ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సోమినేని రవీంద్ర, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిహెచ్ మాధవి, వై అశోక్, ఎన్ రమణయ్య, కె శ్రీనివాసులు, గ్రామ పార్టీ అధ్యక్షులు చొప్పర రాఘవులు, నాయకులు చెరువుపల్లి సాంబయ్య, చెరువుపల్లి మల్లికార్జున, చెరువుపల్లి బైటం కయ్య, చెరువుపల్లి పెద మాల్యాద్రి, ఇన్నమూరి కృష్ణయ్య, జల్లి మధు,చుండి మాల్యాద్రి, చెరువుపల్లి హనుమంతరావు, చెరువుపల్లి అశోక్, తిరుమల శెట్టి కోటేశ్వరరావు, తిరుమల శెట్టి నరసింహారావు, చొప్పర బ్రహ్మయ్య, చుండి బ్రహ్మయ్య, ఇరుపని కిష్టయ్య, చొప్పర మాల్యాద్రి, ముతకని ప్రసాదు,ముతకని సుధాకర్, బోడ అంజిబాబు, ఇరుపని కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

